### ధూపం

దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం।
ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదోభవ॥
ఓం శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః
ధూపమాఘ్రాపయామి

### దీపం

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినాద్యోతితం మయా।
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే॥
ఓం శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః
దీపం దర్శయామి



### నైవేద్యం

ఉండ్రాళ్లు, కొబ్బరికాయ వంటి మహానైవేద్యం చూపించాలి.
ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
**నైవేద్యంపై పుష్పంతో నీళ్లు చిలకరించాలి.**
ఓం సత్యంత్వర్తేన పరిషించామి (**నైవేద్యం చుట్టూ నీళ్లు చల్లాలి**) ఓం అమృతమస్తు (**స్వామివారి దగ్గర నీళ్లు చల్లాలి**) ఓం అమృతోపస్తరణమసి **అని నైవేద్యం చుట్టూ మళ్లీ నీళ్లు చల్లి ఎడమ చేతితో కుడిచేతిని పట్టుకుని కింది శ్లోకాన్ని, మంత్రాలను చదువుతూ కుడిచేతితో అయిదుసార్లు నైవేద్యాన్ని స్వామివారికి చూపించాలి.**
ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా.. మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (**నీళ్లు సమర్పించాలి**)అమృతాపిధానమసి. ఉత్తరాపోశనం సమర్పయామి (**నీళ్లు చిలకరించాలి**) హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి అంటూ నీళ్లు చల్లాలి.

### తాంబూలం

**పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం।
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినే నమః తాంబూలం సమర్పయామి**

### పుష్పం

**సుగంధానిచ పుష్పాణి జాజీకుందముఖానిచ।
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే॥
ఓం శ్రీవరసిద్ధి వినాయక స్వామినే నమః సువర్ణ పుష్పం సమర్పయామి**

### నీరాజనం

**సమ్రాజంచ విరాజంచ అభిశ్రీః
యాచనో గృహే లక్ష్మీ రాష్ట్రయాముకే
తయామాసగ్ం సృజామసి సంతత
శ్రీరస్తు సమస్త సన్మంగళాని భవంతు
నిత్య శ్రీరస్తు నిత్య మంగళాని భవంతు
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః నీరాజనం సమర్పయామి**
పుష్పంతో హారతి పళ్లెంపై నీళ్లు చల్లి హారతిని అందరూ కండ్లకు అద్దుకోవాలి. నీరాజనం అనంతరం... శుద్ధ ఆచమనీయం సమర్పయామి. స్వామివారిపై పువ్వుతో నీళ్లు చిలకరించాలి.





